## తెలంగాణ సెంటిమెంట్‌తో ఇంకా ఎన్నాళ్లు రాజకీయాలు?



వివరాలు మెయిన్‌లో...


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం 20 | ఫిబ్రవరి, 2026 | పేజీలు :06


# మత్తును వీడి ఉజ్వల భవిష్యత్తు పొందండి

### విద్యార్థులతో కలిసి మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పోరాడుతామని ప్రతిజ్ఞ
### గూడూరు ఎక్సైజ్ సిఐ బిక్షపతి
### గూడూరు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సదస్సులు



**ప్రజాపక్షం/గూడూరు;**యువత మొత్తం విడిచిఉజ్వల భవిష్యత్తును పొందాలని గూడూరు ఎక్సైజ్ సీఐ బిక్షపతి సూచించారు.గురువారం మమబూబాబాబాద్ జిల్లా లో మత్తు పదార్థాల వినియోగాన్ని నిర్మూలించాలనే లక్ష్యంతో గూడూరు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో విస్తత స్థాయి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈకార్యక్రమం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా ప్రోహిబిషన్ ఎక్సైజ్ అధికారి బి.కిరణ్ ఆదేశాల మేరకు గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీ కేసంముద్రం మరియు కల్వల మోడల్ స్కూల్‌లలో గూడూరు ఎక్సైజ్ సిఐ ఎన్ బిక్షపతి నాయకత్వంలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సదస్సులు నిర్వహించాడం జరిగింది.

మత్తుకు దూరం ఉజ్వల భవిష్యత్తుకు దగ్గరం అనే సందేశంతో ఎక్సైజ్ సిఐ బిక్షపతి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. యువత మత్తు పదార్థాలకు బానిసలవకుండా చదువు లక్ష్యాలపై దృష్టి పెట్టి ఉన్నతమైన భవిష్యత్తును నిర్మించుకొవాలని సూచించారు. డ్రగ్స్ అలవాటు శారీరక ఆరోగ్యన్ని మాత్రమే కాకుండా మానిసిక స్థితిని కూడా తీవ్రంగా దెబ్బతీస్తుందని ఇది ప్రాణాంతక పరిణామాలకు దారితీస్తుందని హెచ్చరించారు.అలాగే మత్తు పదార్థాల విక్రయం వినియోగం చట్టరీత్యా రేరమని ఇలాంటి చర్యలు విలువైన కెరీర్న్ నాశనం చేస్తాయని సృష్టం చేశారు. అనుమాస్పద ఘటనలు గమనించిన వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈసందర్బంగా విద్యార్థులు సామాజిక బాధ్యతను గుర్తించి తమ చట్టుపక్కల వారిని కూడా మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా ప్రోత్సహించాలని తెలిపారు. తల్లి దండ్రులు పిల్లల ప్రవర్తనలో మార్పులను గమనిస్తూ సరైన మార్గనిర్ధేశనం చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈకార్యక్రమంలో గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీ పిన్నిపాల్ మల్లికార్జున్ స్కూల్ ప్రిన్నిపాల్ పరిమి నవీన్ ఉపాద్యాయులు వీరబాబు ఫిలిప్స్ సరేందర్ ప్రవళిక పీడి లలిత ఎక్సైజ్ శాఖ అధికారరులు సుధాకర్ నరేస్ గద్దర్ సాయి రామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా డెయిరీ అభివృద్ధి పనులు వేగవంతం



# కొడవటంచ ఆలయాన్ని సందర్శించిన ఎంపి డాక్టర్ కడియం కావ్య





**ప్రజాపక్షం/భూపాలపల్లి/ రేగొండ :**భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం, కొడవటంచ గ్రామంలో ఈ నెల 21న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానము పున:ప్రతిష్ఠాపన నేపథ్యంలో గురువారం ఆలయానికి చేరుకున్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ తో కలిసి ఆలయ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, రేగొండ మండలం కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని తెలంగాణలో రెండవ యాదాద్రిగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ. 12.15 కోట్ల భారీ నిధులతో పునరుద్ధరణ పనులు చేపట్టిందన్నారు. ఇటీవల ఫిబ్రవరి 8న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ అభివృద్ధి పనులను, అతిథి గృహాన్ని ప్రారంభించారని తెలిపారు. యా దాద్రి తరహాలో కొడవటంచను తీర్చిదిద్ది, గ్రామీణ పర్యాటక రంగాన్ని, ఆర్థిక ప్రగతిని పెంపొందించడం ప్రభుత్వ లక్ష్యం అని ఎంపి డా।। కడియం కావ్య స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నాయినేని సంపత్ రావు, మాజీ వరంగల్ డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వరరావు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

**కొడవటంచ ఆలయ చైర్మన్ గా సంపత్ రావు ప్రమాణ స్వీకారం:ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గండ్ర**

భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం కొడవటంచ గ్రామంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు.ఈ దేవాలయం నూతన చైర్మన్‌గా నాయినేని సంపత్ రావు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి శాలువాతో సన్మానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..దేవాలయాలు భక్తి, ఆధ్యాత్మికతకు నిలయాలే కాకుండా సమాజానికి సాంస్కృతిక కేంద్రాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. నూతన పాలక వర్గం సభ్యులు ఐక్యంగా పనిచేసి దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.అలాగే భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించే దిశగా అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, గ్రామ పెద్దలు, భక్తులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చెరువు కట్ట రోడ్డుకు మరమ్మతులు



**ప్రజాపక్షం/హత్నూర :** హత్నూర నుండి నవాబ్ పేట గ్రామానికి వెళ్లే చెరువు కట్ట రోడ్డును గురువారం నవాబ్ పేట సర్పంచ్ ఎరుకలి బుచ్చయ్య మరమ్మతులు చేయించారు. ఈ సందర్బంగా సర్పంఛ్ బుచ్చయ్య మాట్లాడుతూ చెరువు కట్ట రోడ్డుపై నుండి రాత్రి పగలు, అనే తేడా లేకుండా పాదాచారులు ,ద్విచక్రవాహన దారులు ,ట్రాక్టర్లు, కార్లు, నడుస్తుంటాయిని రోడ్డు గుంతలమయం కావడంతో ప్రయాణికుల రాక పోకల కు ఇబ్బంది కారంగా మారిందన్నారు. ఈ రోజు మరమ్మతులు చేయించడం వల్ల ఒక సమస్య తీరినట్లైందిని సర్పంచ్ తెలిపారు. చెరువు కట్ట రోడ్డు మరమ్మతులు చేయించడం పట్ల గ్రామానికి చెందిన పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్ బుచ్చయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి సాయి కిరణ్ స్థానిక నాయకులు రంగం పేట ,హరిబాబు, కె. ఎల్లయ్య హాజీ పాషా, ఫహీం, మోహన్, అశోక్, ప్యారామియా చిత్తారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివాజీ మహారాజ్ జయంతి

**ప్రజాపక్షం/హత్నూర :** హత్నూర మండలం కాసాల గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు చత్రపతి శివాజీ మహా రాజ్ చిత్రపట్టానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ హిందూ దర్శనం కోసం పోరాడిన మహానీయుడన్నారు. మొగలుల కాలంలో ఈ దేశంలో హిందూ దేవాలయాలు ధ్వంసం చేయడం, హిందువులపై దాడి చేయడం ఎన్నొ ఆరాచకాలు చేశారన్నారు. శివాజీ మహారాజ్ అంటే మొగలులకు వెన్నులో వణుకు పుట్టించిన మహా వీరుడన్నారు. శివాజీ మహారాజ్ తన యుద్ధ నైపుణ్యంతో గిరిల్లా దళాలు ఏర్పాటు చేసే హిందువులను సంఘటితం చేస్తూ సనాతన ధర్మానికి రక్షణగా నిలబడ్డ, మహావీరుడు శివాజీ మహారాజ్ అని కొనియడారు. తన తల్లి చత్రపతి శివాజీ నీ చిన్నతనం నుండి తల్లి పాలతో పాటు ఉగ్గు పాలు పోసి దేశానికి దర్మానికి రాజ్యానికి రక్షణగా, ఒక యోదుడిలాగ తయారు చేసింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అరుణ్ గౌడ్, సుభాష్, శ్రీకాంత్ , కృష్ణగౌడ్, శ్రీను, మహేష్, వేణుగోపాల్ ,శ్రీరామ్ ,మల్లేశం, లింగం, అంజనేయులు ,మహిష్, రామాగౌడ్, అనిల్, సురేష్, మహేష్ ,దీలిప్, గణేష్, కుమార్ వీరిష్, రమేష్, పాల్గొన్నారు.

# వివాహానికి రూ.50 వేలు బహుకరణ

**ప్రజాపక్షం/హత్నూర :** వివాహానికి యాబై వేలు బహుకరించి గుంతపల్లి సర్పంచ్ పడమటి అనంత్‌రెడ్డి తన మంచితనాన్ని చాటుకున్నారు. మండల పరిధిలోని గుంతపల్లి గ్రామానికి చెందిన హరిజన్ బోవయ్య నాగమణి దంపతుల కుమార్తె వివాహానికి గ్రామ సర్పంచ్ పడమటి అనంత్‌రెడ్డి ఆర్థికంగా వారికి అండగా ఉండాలనే సంకల్పంతో వారికి యాబైవేలు రూపాయాలను అందజేశారు. ఈ సందర్బంగా హరిజన్ బోవయ్య, కుటుంబ సభ్యులు అనంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ అభినందించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమ కేసులకు భయపడేది లేదు

## ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్



**ప్రజాపక్షం / గజ్వేల్:** కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమ కేసులకు భయపడేది లేదని రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో ఎన్నో అక్రమ కేసులు ఎదుర్కొని ప్రత్యేక రాష్ట్ర సాధనలో ముందున్న తమను వేధింపులకు గురి చేస్తుండడం సిగ్గుచేటు కాగా, ఇందుకు తగిన మూల్యం చెల్లించుకుంటారని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే ముంపు గ్రామాల్లోకి మాజీమంత్రి హరీష్ రావు ప్రచారాన్ని అడ్డుకోగా, ఆయన వస్తే కాంగ్రెస్ బండారం బయట పడుతుందని కుట్రలు చేసి బిఆర్ఎస్ కు వ్యతిరేకంగా విష ప్రచారం చేసినట్లు ఆరోపించారు. పోలీసుల అనుమతితో ముంపు గ్రామాల్లో ప్రచారం చేసిన తమపై అక్రమ కేసులు నమోదు చేయడం ఏమిటని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేండ్లు కావస్తున్నా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అధికారాన్ని అడ్డం పెట్టుకొని కేసులు పెడితే భయపడే సమస్యే లేదని అన్నారు. ప్రజల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూనే కాంగ్రెస్ అరాచకాలు ఎండగడతామని చెప్పారు. తమ ప్రభుత్వ హయాంలో స్వేచ్ఛగా తిరిగిన కాంగ్రెస్ నేతలు ప్రస్తుతం తమపై అక్రమ కేసులను ప్రోత్సహించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఎంపీపీ ఉపాధ్యక్షులుగా తనపై అవిశ్వాస తీర్మానం పెట్టి బొక్కబోల్తా పడగా, ప్రజా చైతన్యంతో కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమాలు ఎదుర్కొంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కిరణ్ కుమార్ చారి, బచ్చలి మైపాల్ నర్సింహారెడ్డి, నాయకులు నగేష్, శివకుమార్, భాస్కర్, రాంరెడ్డి, పెంటారెడ్డి, రాజు పాల్గొన్నారు.

# రాంపూర్ గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం




**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట్ మండలం రాంపూర్ గ్రామంలో గురువారం నాడు జిల్లా పశు గణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో జిల్లా పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ సహకారంతో ఉచితం పశువైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ పొన్నబోయిని ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. మండల పశు వైద్యాధికారి డాక్టర్ మణికుమార్ సర్పంచ్ ప్రవీణ్ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ నివారణ శిబిరం ప్రారంభించారు. డాక్టర్ మణికుమార్ మాట్లాడుతూ, పాడి పశువులలో గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు చేయించుకొని సకాలంలో చూడికట్టేలా చూసుకోవాలన్నారు. పాడి పశువు ఈనిన తర్వాత 90 రోజుల ఎద లక్షణాలను గుర్తించి గోపాలమిత్ర ద్వారా కృత్రిమ గర్భధారణ చేయించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సెక్స్ సాటర్డే సెమెన్ ద్వారా కృత్రిమ గర్భధారణ చేయించుకోవడం 90 శాతం ఆడ దూడలు జన్మిస్తాయని మేలు జాతి లేగ దూడలు జన్మించడం వలన పాడి రైతులు లాభపడతారని పుట్టిన లేగ దూడలకు 15 రోజుల తర్వాత నుండి ఆరు నెలల వరకు నట్టల నివారణ మందులను వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఎలా అనిల్, ఎల్‌ఎస్ఏ స్వప్న, మెదక్ జిల్లా గోపాల మిత్ర సూపర్ వైజర్ యం.శ్రీనివాస్ రెడ్డి, గోపాల మిత్రులు కె.బాబు, బి. సంతోష్ రెడ్డి, ఎన్.స్వామి, వార్డ్ మెంబర్లు దొంత బోయిన బాలరాజ్, గ్రామ పాడి రైతులు కన్నా అంజా గౌడ్, యాడారం శివగౌడ్, పోన్నబోయిన స్వామి, యాడారం యధగౌడ్ ,అనుప శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మికి ఘనసన్మానం



**ప్రజాపక్షం / హుస్నాబాద్ ఫిబ్రవరి :** హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి కొంమురయ్యకు 14 వార్డు సాయినగర్ ,రెడ్డినగర్ ప్రజలు , 11 వార్డు కౌన్సిలరు పూదరి వరప్రసాద్‌కు గీత కార్మిక సంఘం సభ్యులు శాలువతో ఘన సన్మాణం చేసి శుభాకాంక్షలు తెలిపారు. దండి లక్ష్మి మాట్లాడుతూ 14 వార్డు ప్రజల సహకారంతో గెలిపించి నందుకు ప్రతి ఒక్కరికి ధన్యావాదములు తెలుపుతూ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడు సహకారంతో నేను మున్సిపల్ చైర్మెన్ అయినందుకు ఎంతో ధన్యురాలుని పట్టణ ప్రజల అందరి సహకారంతో పట్టణంలో ప్రజలకు అందుబాటులో ఉండి పట్టణం అభివృద్ధికి , సమస్యల పరిష్కారం కొసం కృషి చేస్తానని అన్నారు. పట్టణంలోని ప్రతి ఒక్కరు పట్టణ అభివృద్ధికి భాగస్వాములై మీ సూచనలు సలహాలు స్వీకరించి పట్టణంలు అన్ని రంగాల్లో ముందుకు తీసుకుతీసుకుపోతానని అన్నారు. ఈ కార్యక్రమంలో గట్టు రాములు, అనుమడ్ల రవిందర్‌రెడ్డి, గాజుల భగవాన్, సంజీవరెడ్డి,మహెందర్, సంజీవరెడ్డి, తో పాటు కాలని ప్రజలు, గీత కార్మిక సంఘం నాయకులుయశ్రీనివాస్, తిరుపతి గౌడు, నర్సగౌడు, రాజయ్యగౌడు, సత్యానారణ,మల్లేశం, వెంకటేశ్‌గౌడులు,పాల్గోన్నారు.

# మహిళల ఆర్థిక సాధికారతకు సమాఖ్య సంఘాలు

## ధూల్మిట్ట సర్పంచ్ జగన్‌మోహన్ రెడ్డి

**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** మహిళా సంఘాల ఆత్మవిశ్వాసం, స్వయం ఉపాధి, మహిళల ఆర్థిక సాధికారతకు మహిళ సమాఖ్య సంఘాలు కీలకం అని, స్వయం సంఘాలు ఒకే వేదికపైకి తీసుకవచ్చి వారిఆత్మగౌరవానికి మహిళలకు సమాఖ్య భవనాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని గ్రామ సర్పంచ్ ధూల్మిట్ట సర్పంచ్ గునుకుల లీల జగన్‌మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ధూల్మిట్ట మండలకేంద్రంలో రెండు విఓ సంఘాల మహిళలకు రెండు భవనాల నిర్మాణం కోసం ధూల్మిట్ట మండలకేంద్రంలో గురువారం గ్రామ ఉప సర్పంచ్ తుషాలపురం రాజుతోపాటుగా వివో సంఘాల మహిళలతో కలసి సర్పంచ్ గునుకుల లీల జగన్ మోహన్ రెడ్డి భూమిపూజ నిర్వహించారు. అంనంతచారిలకు గ్రామస్తుల తరుపున అభినందనలు తెలుపుతున్నట్లు గునుకుల లీల జగన్‌మోహన్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ధూల్మిట్ట మండల అధ్యక్షులు కోల సాయిలు, కాంగ్రెస్ పార్టీ ధూల్మిట్ట మండల శాఖ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి. రఫి, కాగ్రెస్ పార్టీ ధూల్మిట్ట గ్రామ శాఖ అధ్యక్షులు చెప్యాల అనిల్ గౌడ్, గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు ఆలేటి లత లక్ష్మారెడ్డి, మన్నే కవిత రాజేందర్, గందె అరుణ ఈశ్వర్‌తో పాటుగా వివో మహిళ సంఘాలు ఝాన్సీ, మదర్ తెరిసా సంఘాల మహిళ నాయకురాళ్లు మాజీ సర్పంచ్‌లు, గ్రామ ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గోన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం



**ప్రజాపక్షం/పాపన్నపేట:** విద్యార్థులు కష్టపడి ఉన్నత చదువులు చదివి భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉన్నప్పుడే చదువు చెప్పిన అధ్యాపకులకు, తల్లిదండ్రులకు సంతోషం కలుగుతుందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నర్సింలు అన్నారు. గురువారం మండల కేంద్రమైన పాపన్నపేట లో ని జూనియర్ కళాశాలలో వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు నూతన వస్త్రలు ధరించి కళాశాలకు హాజరు కావడంతో కళాశాల పూర్తిగా పండగ వాతావరణం నెలకొంది. విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు. ప్రిన్సిపల్ నర్సింలు మాట్లాడుతూ, విద్యార్థుల జీవితంలో విద్యార్థి దశలో ఉన్నప్పుడు తరగతులు మారే కొద్ది విడిపోవడం సహజంగా జరుగుతాయి కానీ బాధపడకుండా కష్టపడుతూ పై చదువులు చదివి ఉన్నత స్థాయిలో ఎదిగినప్పుడే మనము చదువుకున్న కళాశాలకు, జన్మనిచ్చిన తల్లిదండ్రులు, అధ్యాపకులకు నిజమైన ఆనందం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహిత అనుమానాస్పద మృతి



**ప్రజాపక్షం/వెల్దుర్తి:** మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం శేరిల్లా గ్రామంలో మంజుల అనే వివాహిత అనుమానాస్పద స్థితిలో ఇంట్లో ఉరి వేసుకొని మృతి చెందిన సంఘటన కలకలం రేపింది మృతురాలి మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తూ బంధువులు ఆందోళనకు దిగారు. ఉద్రిక్తత నెలకొనడంతో తూప్రాన్ సీఐ రంగా కృష్ణ గౌడ్ ఘటనా స్థలానికి చేరుకుని భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. బాధితులతో మాట్లాడి శాంతింపజేసే ప్రయత్నం చేస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా వెల్దుర్తి ఎస్సై రాజు ఆధ్వర్యంలో పోలీసులు పహారా కాస్తున్నారు.

# ఫోరమ్ ఫర్ బెటర్ ఆధ్వర్యంలో శివరాజ్ మహారాజ్ 396 జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** ఫోరమ్ ఫర్ బెటర్ ఆద్వర్యంలో శివరాజ్ మహారాజ్ 396 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చత్రపతి శివాజీ మహారాజ్ 396 వ జయంతి కార్యక్రమం పురస్కరించుకొని సంగారెడ్డి బై పాస్ రోడ్డు లోని శివాజీ చౌక్ వద్ద చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూల మాల వేసి శివాజీ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్బంగా ఫోరమ్ అధ్యక్షులు శ్రీదర్ మహేంద్ర మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ భారత దేశ పోరాట చరిత్రలో వీరుడా నిలిచిన బహుజన చక్రవర్తి అని ఆయన తన చిన్న నాటి నుండే భారతీయుల సంస్కృతిక ఆత్మ గౌరవ పోరాటం చేయడంలో గొప్ప ధైర్యవంతుడని ఆయన పాలన సైతం బహుజనుల హితం కోసం కొనసాగిందని అందుకే ఆయన బహుజన చక్రవర్తిగా ఖ్యాతి పోందారని ఆయన జీవిత చరిత్ర ను నేటి యువతన ఆదర్శంగా తీసుకొని సమాజంలో జరుగున్న అన్యాయాలు దౌర్జన్యాలపై పోరాటం చేసి బహుజనుల హక్కుల పాదనకు నేటి తరం యువత కృషి చేయాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో పోరమ్, ఉపాద్యాక్షలు సజ్జద్ ఖాన్, ప్రదాన కార్యదర్శి, అమిదిపురం మహేష్, కుమార్, సహా కార్యదర్శి పాండు రంగం కార్యవర్గ సభ్యులు సాయి వరాల కృష్ణి రెడ్డి, సుమన్ , సర్వేష్ చారి శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీ కార్మికులతో సమానంగా వేతనాలు చెల్లించాలి

10 వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్



**ప్రజాపక్షం/ నర్సంపేట :** విలీన గ్రామాల కార్మికులను మున్సిపాలిటీ కార్మికులుగా గుర్తించి, మున్సిపాలిటీ కార్మికులకు చెల్లిస్తున్న వేతనాలతో పాటు సమానంగా చెల్లించాలని 10 వార్డ్ కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్ అన్నారు. విలీన గ్రామాల కార్మికులతో కలిసి మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌కు వినతి పత్రం గురువారం అందించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో 2025 ఫిబ్రవరి 6 తేదీన 8 గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీలో విలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నాటి నుండి నర్సంపేట మున్సిపాలిటీ విలీనమైన 8 గ్రామల కార్మికులు 36 మంది గత సంవత్సర కాలంగా నర్సంపేట మున్సిపాలిటీలో పనిచేస్తున్నారని, విలీనం చేసిన 8 గ్రామల కార్మికులకు మున్సిపాలిటీ కార్మికులకు చెల్లిస్తున్న 16,600 వేతనాన్ని చెల్లించకపోవడం దారుణమన్నారు. గత సంవత్సరం కాలంగా చేస్తున్నది మున్సిపాలిటీ పని అయినప్పటికీ మున్సిపాలిటీ కార్మికులగా గుర్తించకుండా పంచాయతీ కార్మికులకు చెల్లిస్తున్న వేతనాలు చెల్లించడం అన్యాయమన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని 36 మంది కార్మికులు అనేకసార్లు మున్సిపల్ కమిషనర్ కు విన్నవించిన పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వివరించడం సరికాదన్నారు. కొంతమంది మున్సిపాలిటీ అధికారులు మీకు జీతాలు పెంచే ప్రయత్నం చేస్తానని కార్మికుల దగ్గర నుండి డబ్బులు వసూలు చేసి అవినీతికి పాల్పడడం సిగ్గుమాలిన చర్యఅన్నారు. ఇప్పటికైనా విలీన గ్రామాల కార్మికులను మున్సిపాలిటీ కార్మికులతో సమానంగా పనిచేస్తున్నటువంటి కార్మికులకు రూ. 16600 జీతాన్ని అమలు చేయాలని మున్సిపాలిటీ కార్మికులు ఏ విధమైనటువంటి సౌకర్యాలు ఉన్నాయో అవి కచ్చితంగా వీరికి అమలు చేయాలని లేకపోతే కార్మికులను సమీకరించి ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కార్మికులు, ఎండీ యాకుబ్, నర్రా కృష్ణ, కొర్ర వీరన్న, నల్ల మహేందర్, ముత్తినేని రమేష్, పోలబోయిన శ్రీను, బొల్ల పరాశరములు, కల్వచర్ల రమణాచారి, జెట్టబోయిన మల్లయ్య, కుమ్మరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/నల్లబెల్లి:** అనారోగ్యంతో మృతి చెందిన మహమ్మద్ తహీర్ పాష మృతి చెందడంతో కుటుంబానికి సానుభూతిని తెలుపుతూ దశదిన కర్మ గాను ఆర్థిక సహాయంగా సర్పంచ్ అబ్బర బోయిన లలిత సురేష్ 5100 కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు . గురువారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని కొండాపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఎండి తహార్ పాషా కుటుంబాన్ని ఆదుకొనుటకు గ్రామస్తులు ముందుకు వచ్చారు . ఈ కార్యక్రమంలో ప కల్లీ సాంబయ్య కారోబార్ , శీను , వాసం కన్న య్య ,గొల్లపల్లి అశోక్ , లక్క లక్ష్మి నారాయణ,బొమ్మరికొమర రెడ్డి , బోయిన కుమార్ ,ఉడుతల రాజు పాల్గొన్నారు .

# పిఆర్సి వెంటనే ప్రకటించాలి

**ప్రజాపక్షం/పాపన్నపేట:** ఫిబ్రవరి 19 ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే పీఆర్సీ ప్రకటించాలని తపస్ జిల్లా కోశాధికారి మంగ నర్సింలు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన పాపన్న పేటలో విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే పిఆర్సి ఇస్తామని ప్రకటించారని, ఇప్పటికీ కనీస స్పందన లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు వీటితోపాటు ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన ఐదు డీఏలను సైతం విడుదల చేయాలని ఆయన కోరారు.సిఎం స్పందించకపోతే సంఘం పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు.

# గుండె పోటుతో రిమాండ్ ఖైదీ మృతి

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** గుండెపోటుతో ఓ రిమాండ్ ఖైదీ మృతి చెందిన సంఘటన సంగారెడ్డి సెంట్రల్ జైలులో చోటు చేసుకుంది. జైలు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం వట్పల్లి మండలం మర్వెల్లి గ్రామానికి చెందిన పెద్దగొల్ల విఠల్ (61) గత నెల జనవరి 31 న హత్యయత్నం తో పాటు రివాల్వర్ తో బెదిరించిన కేసులో శిక్ష నిమిత్తం సంగారెడ్డి జైలుకు వచ్చాడు. అయితే గురువారం ఉదయం 7.30 గంటల ప్రాంతంలో రిమాండ్ ఖైదీగా ఉన్న విఠల్‌కు ఒక్కసారిగా గుండెపోటు వచ్చింది. ఇది గమనించిన జైలు సిబ్బంది హుటాహుటిన అతడిని సంగారెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు . అక్కడ చికిత్స పొందుతూ అతడు మృతి చెందాడు. ప్రస్తుతం మృతి దేహాన్ని సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీ గదిలో భద్రపరిచారు. పోస్టుమార్టం అనంతరం ఇతర ప్రక్రియలు పూర్తి చేసి మృతిదేహాన్ని వారి కుటుంబ సభ్యులకు జైలు అధికారులు అప్పగించనున్నారు.

# భీమేశ్వరాలయంలో పూజలు చేసిన నెక్కొండ కాంగ్రెస్ నేతలు



**ప్రజాపక్షం/నెక్కొండ:** మున్సిపల్ ఎన్నికల అనంతరం విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ నర్సంపేట నియోజకవర్గంలో వివిధ వార్డులకు ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డి ఆదేశాలతో ఇన్‌చార్జిలుగా పనిచేసిన నెక్కొండ మండల కాంగ్రెస్ నాయకులు ఆంధ్రప్రదేశ్ లోని పుణ్యక్షేత్రాలను సందర్శిస్తున్నారు. ఈ క్రమంలో టిపిసిసి సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి ఆధ్వర్యంలో నెక్కొండ మండల కాంగ్రెస్ నేతలు భీమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దక్షిణ భారతదేశంలోని ప్రసిద్ధ పంచారామ క్షేత్రాలలో ఒకటైన ఈ పవిత్ర దేవస్థానంలో భక్తిశ్రద్ధలతో అభిషేకాలు, అర్చనలు చేసి, ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. కాంగ్రెస్ పార్టీ విజయానికి దైవానుగ్రహం కలగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల అధ్యక్షుడు బక్కి అశోక్, ప్రధాన ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, ఓబిసి సుబ్బారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. భక్తి భావంతో కూడిన ఈ పుణ్యక్షేత్ర దర్శనం కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని నేతలు తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో పాటు దైవకృప కూడా తమకు లభిస్తుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు.

# శివాజీ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో గురువారం రోజున ఛత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటుకు శివాజీ యూత్ ఆధ్వర్యంలో సర్పంచి నాతి అంజమ్మ లక్ష్మీ గౌడ్ చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శివాజీ విగ్రహానికి పూలమాల వేసి టెంకాయ కొట్టి అనంతరం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు దాతలుగా ముందుకు రావాలని అదేవిధంగా నేటి రోజు నిర్వహిస్తున్న భూమి పూజ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. మునుముందు కూడా ఈ బృహత్తరమైన కార్యక్రమం నిర్వహించడానికి అందరు కలిసికట్టుగా పని చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి నాతి అంజమ్మ లక్ష్మగౌడ్ ఉపసర్పంచి దేవరాజ్ యాదవ్, మాజీ ఎంపీపీ సిద్దరాములు మాజీ సర్పంచ్ విజయ్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ దేశెట్టి లింగం, శివాజీ యువ సేన యూత్ గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మరో ఆధ్యాత్మిక కేంద్రంగా గూడురును తీర్చిదిద్దుతాం

శ్రీగురుపీఠం చారిటబుల్ ట్రస్టు చైర్మన్ శివకుమార్‌గౌడ్

**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండలంలోని గూడురు గ్రామంలో స్వర్గీయ జిన్నారం పెద్దగౌని లింగయ్యగౌడ్ అంజమ్మ స్మారకార్థం నిర్మించిన శ్రీగురుపీఠంలో ప్రపంచంలోనే ఎక్కడ లేనివిధంగా దత్త పంచాయతనం, షిరిడి సాయిబాబా ఆలయ నిర్మాణం చేపట్టడం జరిగిందని శ్రీగురుపీఠం చారిటబుల్ ట్రస్టు ఫౌండర్ చైర్మన్ హైకోర్టు సీనియర్ న్యాయవాది జిన్నారం శివకుమార్‌గౌడ్ రమాదేవి దంపతులు అన్నారు. గురువారం సందర్భంగా శ్రీగురుపీఠంలో దివ్యమూర్తులకు అభిషేకం, అర్చనలు, మద్యాహ్న హారతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే శివ్వంపేట, గూడురు ప్రాంతాలను గొప్ప ఆధ్యాత్మిక కేంద్రాలుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతోనే మొదటగా శివ్వంపేటలో శ్రీబగలాముఖి శక్తిపీఠం చేపట్టామని, అమ్మవారి శక్తి పీఠం నేడు ప్రపంచఖ్యాతిని గడించడం జరిగిందన్నారు. తదుపరి గూడురులో శ్రీగురుపీఠం నిర్మాణానికి పూనుకోవడం జరిగిందని ఆయన అన్నారు. స్వామివారి ఆశీస్సులు ప్రతినిత్యం అందరిపై ఉండాలని దత్తాత్రేయస్వామిని వేడుకుంటున్నట్టు అన్నారు. అనంతరం భక్తులందరికి ట్రస్టు ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బేగరి నర్సయ్య, శివ్వంపేట సర్పంచ్ వెంకటేశ్వర్, చండి సర్పంచ్ ప్రవీణ్‌గౌడ్, ఉపసర్పంచ్ సౌజన్యనరేష్, మండల పార్టీ అధ్యక్షులు సుదర్శన్‌గౌడ్, బండారి గంగాధర్, ఏనుగు కృష్ణారెడ్డి, ఆంజనేయులు, ట్రస్టు సభ్యులు జిన్నారం శివకుమార్‌గౌడ్, రాజ్యం భిక్షపతియాదవ్, స్వామివారి సేవకులు కొంతాన్‌పల్లి సత్యనారాయణ, రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# యూరియా బుకింగ్ యాప్‌పై రైతులకు అవగాహన

**ప్రజాపక్షం/కొల్చారం:** మెదక్ జిల్లా కొల్చారం మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి రైతు వేదికలో జిల్లావ్యవసాయ అధికారి దేవ్ కుమార్ యూరియా బుకింగ్ యాప్ గురించి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో రైతులు యూరియా ఎలా బుక్ చేసుకోవాలి క్షుణ్ణంగా రైతులకు వివరించారు. అలాగే వరి పంట పొలాలను పరిశీలన చేశారు. వరిలో జింకులోపలక్షణాలు గుర్తించి రైతులకు సలహాలు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్, టెక్నికల్ ఏవో హర్ష, మండల వ్యవసాయ అధికారి శ్వేతా కుమారి, పోతంశెట్టిపల్లి క్లస్టర్ ఏ ఈ ఓ నిరోషా, పోతంశెట్టిపల్లి సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్, ఉప సర్పంచ్ దుర్గాప్రసాద్ ( నాని) గ్రామ పెద్దలు చిట్యాల యాదయ్య, గౌరీ శంకర్, తిరుపతి, రాజేష్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో త్వరలో 24 గంటల వైద్య సేవలు



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** అల్లాదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిలో త్వరలో 24 గంటలు వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ తెలిపారు. గురువారం అల్లాదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసి వైద్య సిబ్బంది తో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమీక్ష సమావేశంలో ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీలు, రోజువారి సిబ్బంది సేవలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా ఆదేశాలతో త్వరలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి స్థాయి పెంచి 24 గంటల సేవలు అందుబాటులోకి రానున్నాయి. దీనికోసం యుద్ధ ప్రతిపాదికన చర్యలు తీసుకుంటున్నామన్నారు. కొత్తగా పూర్తిస్థాయి సిబ్బందిని నియమిస్తామని పేర్కొన్నారు. అలాగే ఆస్పత్రిలో నిఘా నేత్రాలు అందుబాటులోకి తెచ్చి జిల్లా జిల్లా కలెక్టర్, డిఎంహెచ్వో కార్యాలయానికి అనుసంధానం చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్, సిబ్బంది సమయపాలన పాటించాలని ఆసుపత్రికి వచ్చే రోగులకు అందుబాటులో ఉండాలని లేనియెడల చర్యలు తప్పవన్నారు. ఆసుపత్రిలో, డాక్టర్, సిబ్బంది మధ్య సమన్వయ లోపం గుర్తించామని వైద్య సేవల విషయంలో ఎవరికి మినాయింపు లేదని, డాక్టర్ తో పాటు ,వైద్య సిబ్బందికి వారం రోజులో తీరు మారకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉప వైద్యాధికారి అనిల వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే సొంతింటి కల

**ప్రజాపక్షం/శివ్వంపేట :** కాంగ్రెస్ పార్టీతోనే సొంత ఇంటి కల నెరవేరుతుందని నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు. మండలంలోని పిల్లుట్ల గ్రామంలో గొల్ల అంజయ్య, మల్లమ్మ దంపతులు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను సర్పంచ్ బుర్ర మురళీగౌడ్‌తో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు కూడు, గూడు కల్పించాలనే ఉద్దేశ్యంతో రేవంత్‌రెడ్డి సర్కార్ తినడానికి సన్నబియ్యం ఉచితంగా అందిస్తూ ఉండడానికి ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తూ పేదల ముఖాలలో ఆనందాన్ని చూడాలని కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని ఆయన అన్నారు. అనంతరం లబ్దిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ మాధవరెడ్డి, మాజీ జెడ్పీటీసీ కమలపూలసింగ్, గ్రామకమిటి అధ్యక్షులు రాఘవరెడ్డి, ఉపసర్పంచ్ గొల్ల స్వామి, బొమ్మిరాల శంకర్, పెద్దపులి సతీష్, గొల్ల భిక్షపతి, విద్యాకమిటీ మాజీ చైర్మన్ పిల్లి మధు, గుల్లయ్యగారి రవి, తలారి హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# వివాహిత అనుమానాస్పద మృతి

**ప్రజాపక్షం/వెల్దుర్తి:** మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం శేరిల్లా గ్రామంలో మంజుల అనే వివాహిత అనుమానాస్పద స్థితిలో ఇంట్లో ఉరి వేసుకొని మృతి చెందిన సంఘటన కలకలం రేపింది మృతురాలి మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తూ బంధువులు ఆందోళనకు దిగారు. ఉద్రిక్తత నెలకొనడంతో తూప్రాన్ సీఐ రంగా కృష్ణ గౌడ్ ఘటనా స్థలానికి చేరుకుని భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. బాధితులతో మాట్లాడి శాంతింపజేసే ప్రయత్నం చేస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా వెల్దుర్తి ఎస్సై రాజు ఆధ్వర్యంలో పోలీసులు పహారా కాస్తున్నారు.

# యువత ఉపాధి అవకాశాల పెంపునకు స్కిల్ బిల్డ్



**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** ఎఐఎస్ఇసిటి, జెన్ ఫ్యాక్ట్ కలిసి యువత ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు స్కిల్ బిల్డ్ ప్రోగ్రామ్ అనే సిఎస్ఆర్ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించాయి. ఈ కార్యక్రమం ద్వారా యువతకు పరిశ్రమలకు అనుగుణమైన నైపుణ్యాలను అందించి, వారిని ఉద్యోగాలకు సిద్ధంగా తీర్చిదిద్దడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రోగ్రామ్ ప్రస్తుతం భారతదేశంలోని జైపూర్, జోధ్‌పూర్, లక్నో, కోల్‌కతా, మదురై, వరంగల్ వంటి ఆరు ప్రాంతాల్లో అమలు చేయబడుతోంది.తెలంగాణ రాష్ట్రంలోని హనుమకొండలోని ఎంవీఆర్ కన్వెన్షన్‌లో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి విద్యా, కార్పొరేట్ రంగాల నుండి అభ్యర్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం భాగంగా వరంగల్‌లో అభ్యర్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ఉపాధి, నైపుణ్య శిక్షణ అందించబడుతుంది.కార్యక్రమం ప్రారంభంలో ఏఐఎస్ఈసీటీ తరపున భోస్లే రూపానంద స్వాగత ప్రసంగం చేసి, విద్య, ఉపాధి మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడంలో నిర్మాణాత్మక నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ప్రాముఖ్యతను వివరించారు. జెన్ ఫ్యాక్ట్ తరపున అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ ఆర్. విఘ్నేష్ పాల్గొని, యువత నైపుణ్యాభివృద్ధికి తమ సంస్థ సీఎస్ఆర్ ద్వారా చేస్తున్న కృషిని వివరించారు.ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ బి. నవీన్ కుమార్, బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ జోనల్ హెడ్ (దక్షిణ) శ్రీనాథ్ గట్టు హాజరయ్యారు. వారు వ్యక్తిత్వ వికాసం, ఉపాధి నైపుణ్యాలు, వ్యాపార అవకాశాలు, ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం ముగింపులో భోస్లే రూపానంద కృతజ్ఞతా ప్రసంగం చేశారు. అనంతరం శిక్షణకు చేరిన అభ్యర్థుల కోసం ప్రత్యేక ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించబడింది.జెన్ ఫ్యాక్ట్ మేనేజ్‌మెంట్ ట్రెయినీ శ్వేత వేముల రోల్ మోడల్ టాక్ ద్వారా విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశాలు, ప్రాక్టికల్ మార్గదర్శకత్వం అందించారు.ఈ భాగస్వామ్యం పరిశ్రమ–విద్యా సంస్థలు–ఎన్‌జిఓల మధ్య బలమైన అనుబంధాన్ని ఏర్పరచి, గ్రామీణ స్థాయిలో నైపుణ్యంతో కూడిన, ఆత్మవిశ్వాసం గల యువతను తీర్చిదిద్దడంలో ముఖ్యమైన ముందడుగు అని చెప్పవచ్చు.

# గ్రామ కమిటీ అధ్యక్షుడిగా వరికెల రాజు

**ప్రజాపక్షం/నడికూడ :** హనుమకొండ జిల్లా నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామంలో ఆరే సంక్షేమ సంఘం గ్రామ కమిటీ ఎన్నికలు గ్రామ పెద్దలు,సంఘ సభ్యుల సమక్షంలో ఈ ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ గౌరవ అధ్యక్షులు నాగూర్ల ధర్మారావు గ్రామ అధ్యక్షుడిగా వరికెల రాజు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా,ప్రధాన కార్యదర్శిగా సురావు బాబు రావు,కోశాధికారిగా లోనే సతీష్ బాధ్యతలు స్వీకరించారు. ఉపాధ్యక్షులుగా మొకిడి రాజన్న,ఎర్రబాటి వెంకటేశ్వర్లు ఇటుకల నర్సింగరావు ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శిగా ఓరవాలా రాజేశ్వరరావు ఎంపికయ్యారు.కార్యవర్గ సభ్యులుగా కానువాలా శ్యాంరావు, నాగూర్ల అభినేష్,ఇటీకాల నాగరాజు, పుష్కూరి విజయ్ భాస్కర్ ఎన్నికయ్యారని కిషన్ రావు,సంతోష్ తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు హనుమకొండ జిల్లా సలహాదారు నాగూర్ల సంతోష్ రావు జిల్లా ఉపాధ్యక్షులు వరికెల కిషన్ రావు గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేస్తూ,సంఘ అభివృద్ధికి కృషి చేసి గ్రామ ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు .నూతన కమిటీ గ్రామ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ముందుండి పనిచేస్తామని సభ్యులు తెలిపారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం/రాయపర్తి:**మండలంలోని గణేష్ కుంట తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మునావత్ తార్య అనారోగ్యంతో మరణించగా వారి పార్థీవ దేహానికి గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్యా నాయక్ పూలమాల వేసి నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్‌రెడ్డి, రెంటాల గోవర్ధన్ రెడ్డి, సర్పంచ్ మునావత్ రఘు, ఉప సర్పంచ్ ఈర చెవ్వ్య , కాశీనాథం, గ్రామ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, రవి, భాస్కర్, నేతావత్ అశోక్, రవి, మంగు నరేష్, అశోక వర్ధ్ సుధాకర్, సోమి, పాల్గొన్నారు.

# అబ్బాస్ అలీ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన సర్పంచ్ రవి

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన దూదేకుల ఖాజా, రహీం పాష తండ్రి దేవరుప్పుల మండల తహశీల్దార్ కార్యాలయంలో అటెండర్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన అబ్బాస్ (75) బుధవారం రాత్రి అనారోగ్య సమస్యతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులకు సర్పంచ్ చింత రవి ప్రగాడ సానుభూతిని తెలిపారు. వారి వెంట వార్డు సభ్యుడు చింత లక్ష్మయ్య, గ్రామపార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి మహేష్, నాయకులు యాదవరెడ్డి, శేఖర్ రెడ్డి, మల్లేష్, సోమయ్య, కృష్ణ, పరుశరాములు, నర్సయ్య, శ్రీను, మహేష్, ఉపేందర్, శేఖర్, యాకస్వామి, నరేందర్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఐఎఫ్‌టియూ జాతీయ నాయకుడు కామ్రేడ్ లింగమూర్తికి నివాళులు



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**కాశిబుగ్గ ఓ సిటీ జంక్షన్‌లో కామ్రేడ్ లింగమూర్తి అలియాస్ రామారావుకు ఐఎఫ్‌టియూ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షతన వహించిన టివిస్ స్వామి, గంగుల దయాకర్ ఐఎఫ్‌టియూ వరంగల్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ కామ్రేడ్ కె లింగమూర్తి ఈ దేశంలో కార్మికులు, కర్షకులు, సామాన్య ప్రజలు వారికి హక్కుల రక్షణకై ఎన్నో పోరాటాలు ప్రభుత్వ ప్రశ్నిస్తూ నిర్బంధాన్ని ఎదుర్కొని ఎన్నో చిత్రహింసలకు గురై జైలు జీవితాన్ని కూడా అనుభవించాడని ఈ రకంగా కార్మికుల హక్కుల రక్షణ కోసం తుది శ్వాస వరకు తన యొక్క పోరాటం ఆపలేదని 2024 ఫిబ్రవరి 14న అనారోగ్యానికి గురై తుది శ్వాస విడిచాడని ఐఎఫ్‌టియూ వరంగల్ జిలా పక్షాన విప్లవ జోహార్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ నగర నాయకులు రాచర్ల బాలరాజు, డాక్టర్ కొంతం కృష్ణ, తెలంగాణ జేఏసి కన్వీనర్ వెంకట్ స్వామి, మాటేటి అశోక్‌కుమార్, వెంగళ సురేష్, గంజి సాంబయ్య, ఐఎఫ్‌టియూ నగర కార్యదర్శి నర్సింగం, అమృత, బిక్షపతి, జంగం రాజనర్సయ్య, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా భవన నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలకేంద్రంలో శ్రీక్రిష్ణవేణి మహిళా సంఘం అధ్యక్షురాలు జక్కిరెడ్డి మమత ఆద్వర్యంలో గురువారం జరిగిన మహిళా భవన నిర్మాణానికి గ్రామసర్పంచ్ బిల్ల యాదగిరి హాజరై శంకుస్థాపన చేశారు.ఈసందర్భంగా యాదగిరి మాట్లాడుతూ మహిళా భవనానికి ఎంఎల్ఏ కడియం శ్రీహరి నిధుల నుండి రూ,20 లక్షల మంజూరు చేయగా భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని.త్వరలోనే రూ,2.50(రెండు కోట్ల యాభై లక్షల) తోమండలకాంప్లెక్స్ నిర్మాణం,అలాగే ప్రభుత్వ పాఠశాల ప్రహారి గోడ నిర్మాణంతో పాటు మహిళా సమాఖ్య భవన నిర్మాణాన్ని ఎంఎల్ఏ కడియం శ్రీహరి చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరుగుతోందని అలాగే ఉప్పరపల్లె గ్రామప్రజలకు రేషన్ షాపుల సౌకర్యం ఏర్పాటుకు అధికారుల నుండి అనుమతి రావడం జరిగింది గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం,అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతోందని అన్నారు కార్యక్రమంలో మాజీసర్పంచ్ మాధవరెడ్డి,కత్తి సంపత్, లక్ష్మణ్ నాయక్ ,మాజీఎంపిపి దండ భాగ్యబుచ్చిరెడ్డి,పిఆర్ఎఇ రూపావతి ,అధ్యక్షురాలు జక్కిరెడ్డి మమత,కార్యదర్శి కూన లక్ష్మి ,కోశాధికారి వెన్నం రజిత వార్డు సభ్యులు,గ్రామస్తులు మహిళాసంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిన వార్డు సభ్యుడు



**ప్రజాపక్షం/నెక్కొండ:**నర్సంపేట నియోజకవర్గ పరిధిలోని నెక్కొండ మండలంలోని అప్పలరావు పేట గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో దొంతి మాధవరెడ్డి పాల్గొని కొత్తగా చేరిన నాయకుడికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజల పక్షాన నిలబడి గ్రామీణాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందన్నారు. గ్రామ స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలంటే ప్రజల మద్దతు అవసరమని, కాంగ్రెస్‌ను బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరడం ద్వారా గ్రామంలో పార్టీకి మరింత బలం చేకూరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముడుగుల అశోక్, మాజీ ఎంపిటిసి మచ్చ వీరన్న, మైనార్టీ నాయకులు షేక్ షబ్బీర్, ఉడుగుల రాజ్ కుమార్, ఊడుగుల క్రాంతి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేషనల్ మిషన్.. నాచురల్ ఫామింగ్



**ప్రజాపక్షం/నడికూడ :** వ్యవసాయ శాఖ నడికూడ మండలం ఆధ్వర్యంలో ముస్త్యాలపల్లి గ్రామంలో నేషనల్ మిషన్ ఆన్ నాచురల్ ఫామింగ్‌పథకంలో భాగంగా ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమము నిర్వహించారు.వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్పందన ఎన్జీవో కూడా పాల్గొనగా ఈ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి రైతులు తప్పకుండా తమకున్న భూమిలో మొదటగా కొంతవరకైనా ఎలాంటి ఎరువులు పురుగుమందులు వాడకుండా కేవలము సహజ సిద్ధ పద్ధతిలో మాత్రమే పంటలు వేసి ప్రకృతి వ్యవసాయం చేయాలని రసాయనాల వినియోగం లేకుండా పంటలు పండించడం,స్థానిక గోమయం,గోమూత్రం వినియోగం, జీవామృతం, ఘన జీవామృతము, బీజామృతం వాడకం,మల్చింగ్ నేలతడిని కాపాడటం,మిశ్రమ పంటలు అంతర పంటలు వేసుకోవడం వంటివి ఈ సహజ సిద్ధ వ్యవసాయం యొక్క ముఖ్య ఉద్దేశమని ఈ కాలంలో వివిధ రకాల పంటలపై విచ్చలవిడిగా ఎరువులు,రసాయనాలను వాడడం వల్ల దాని ప్రభావం మానవాళి ఆరోగ్యం పై పడటంతో పాటు నేల సారవంతము కూడా క్రమేణ క్షీణిస్తుందని సహజ సిద్ధ పద్ధతిలో జీవామృతం, బీజామృతము తయారు చేసే బి.ఆర్.సి సెంటర్ ను రైతులతో కలిసి సందర్శించి,సహజసిద్ధ పద్ధతిలో సాగు చేసేటటువంటి వరి పొలాలను కూడా రైతులతో పాటు కలిసి సందర్శించామని మండల వ్యవసాయ అధికారి పోరిక.జైసింగ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు జనగం ప్రదీప్,మాదారపు రామకృష్ణ,స్పందన ఎన్జీవో రిప్రజెంటేటివ్ దేవేందర్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

# తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం




**ప్రజాపక్షం/హనుమకొండ:** తలసేమియా బాధిత చిన్నారులను ఆదుకునే ఉద్దేశంతో ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ వరంగల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించబడింది. ఛత్రపతి శివాజీ జయంతి, దెంచనాల కివాన్ జన్మదినం సందర్భంగా గురువారం హనుమకొండ రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్‌లో ఈ రక్తదాన శిబిరాన్ని ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు నరేంద్ర నాగవెల్లి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి అతిథులుగా రెడ్ క్రాస్ రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, న్యాయవాది వద్దిరాజు గణేష్ హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, రక్తదానం ద్వారా తలసేమియా బాధితులకు పునర్జన్మను అందించవచ్చని తెలిపారు. తలసేమియా చిన్నారులకు నిరంతరం రక్తం అవసరమవుతుందని, ముఖ్యంగా వేసవి కాలంలో రక్త కొరత ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి తలసేమియా బాధితులను ఆదుకోవాలని పిలుపునిచ్చారు. ఇతరుల ప్రాణాలను కాపాడేందుకు తమ రక్తాన్ని దానం చేసిన రక్తదాతలను అభినందించారు. ఈ శిబిరాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ అధ్యక్షుడు నరేంద్ర నాగవెల్లికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ రక్తదాన శిబిరంలో దాదాపు 40 మంది రక్తదాతలు పాల్గొని రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ రెడ్ క్రాస్ జిల్లా కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, పాలకవర్గ సభ్యులు పుల్లూరి వేణుగోపాల్, బిళ్ళ రమణారెడ్డి, విశ్రాంత ఇంజనీర్ సత్యనారాయణ రావు, ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ చైర్మన్ నాగవెల్లి సరిత నరేంద్ర, ప్రధాన కార్యదర్శి అనిశెట్టి వెంకటేష్, ఉపాధ్యక్షుడు కందికొండ వెంకటేష్, డైరెక్టర్ సవరం రంజిత, సభ్యులు మునిగంటి అమరేంద్ర చారి, అజయ్, రూపేష్, సురేష్, సందీప్, రాజేందర్, రవి నాయక్, రాజేష్ నాయక్ తదితరులు, రెడ్ క్రాస్ సిబ్బంది, రక్తదాతలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన సర్పంచ్

**ప్రజాపక్షం/గూడూరు;** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని హరిచంద్ర తండా గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం సహకారంతో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ఆగ్రామ సర్పంచ్ బోడ సుమిత్ర వీరన్ననాయక్ గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ సుమిత్ర వీరన్న నాయక్ మాట్లాడుతూ నూతనంగా గృహప్రవేశం చేసిన బానోత్ నంద శారదకు ఆమన తన తరపున గ్రామ ప్రజలు తరపున శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో రమేష్ కుర్రాలాలు కృష్ణా నాయక్ రమేష్ దూలియా పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఉన్న వ్యక్తికి సర్పంచ్ పరామర్శ

**ప్రజాపక్షం/గూడూరు;** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం చంద్రుగూడెం గ్రామానికి చెందిన రాసమల్ల రాములు ఇటీవల తన కాలుకు సర్జరీ చేసుకోగా విషయం తెలుసుకున్న గూడూరు సర్పంచ్ సునీత కోమ్మాలునాయక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి కలిసి ఆయనను పరామర్శించి తన ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ చంటి స్వామి వార్డు సభ్యులు ఏకాంబరం నాయకులు సునీల్ మనోజ్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## పసరలో నూతన శివాలయ నిర్మాణానికి శ్రీకారం

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:**పసర గ్రామ పంచాయతీ పరిధిలో నూతన శివాలయం నిర్మాణానికి శ్రీకారం చుట్టేందుకు ఈ నెల 22 ఆదివారం ఉదయం 10:30గంటలకు గ్రామపంచాయతీ ఆవరనలో గ్రామస్థులతో సమావేశం నిర్వహించనున్నట్లు సర్పంచ్ భూక్య సుమలత తెలిపారు ఈ సమావేశంలో శివాలయ నిర్మాణానికి సంబంధించిన అంశాలపై చర్చించి నూతన శివాలయ నిర్మాణ కమిటీని ఏర్పాటు చేయనున్నారు గ్రామ అభివృద్ధిలో బాగంగా అధ్యాత్మిక కేంద్రంగా నిలిచే శివాలయం నిర్మాణ చేపట్టాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. గ్రామ ఆధ్యాత్మిక అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెట్టుకు డీకొని ఒకరి మృతి చెందిన సంఘటన మండలంలోని పోచన్నపేట శివారులో చోటు చేసుకుంది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జనగామ మండలంలోని వెంకిర్యాల గ్రామానికి చెందిన తాళ్లపల్లి సారయ్య (37) గత 12 సంవత్సరాలు క్రితం వివాహం జరిగింది. వీరికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. గత ఐదేళ్ల నుంచి వారు ఆలేరు మండలంలోని కొలనుపాకలో ఉంటున్నారు. ఈ క్రమంలో బుధవారం ఉదయం వెంకిర్యాల వద్ద ఉన్న తన వ్యవసాయ బావి వద్ద పనుల నిమిత్తం వచ్చారు. రాత్రి తిరుగు ప్రయాణంలో జనగామ మండలంలోని పెద్దరాంచర్ల, పోచన్నపేట గ్రామాల మధ్యలో అదుపుతప్పి చెట్టుకు ఢీకొని అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుని భార్య సంధ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతదేహాన్ని జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## జాతిపిత ఒక్కరే ఉన్నారు...ఆయనే మహాత్మగాంధీ: కడియం



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** దేశానికైనా, రాష్ట్రానికైనా ఉన్నది ఒక్కరే జాతిపిత అని ఆయనే మహాత్మ గాంధీ అని కానీ కేసీఆర్‌ను జాతిపిత అని చెప్పుకోవడం బీఆర్ఎస్ నాయకులకు సిగ్గు ఉండాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తీవ్ర స్థాయిలో విమర్శించారు. మండల కేంద్రంలోని తహశిల్దార్ కార్యాలయంలో స్టేషన్‌ఘనపూర్ పట్టణంలోని రైతు వేధికలో ఏర్పాటుచేసిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై మండలానికి చెందిన 15 మంది కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు రూ.15లక్షల 01వేయి 740 విలువగల చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి డిపాజిట్లు కూడా రాలేదన్నారు. కేసీఆర్‌ను తెలంగాణ జాతి పిత అనడానికి బీఆర్ఎస్ నాయకులకు సిగ్గుండాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కుల్ల మోహన్‌రావు, సంతోష్, చాడ కవిత, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కర్ణాకర్ రావు, తహసీల్దార్ రాజేష్,పాల్గొన్నారు.

**పరామర్శించిన కడియం...**

మండల కేంద్రానికి చెందిన బొమ్మెర సంధ్య (32) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరామర్శించారు.ఈ సందర్భంగా కడియం ఆమె చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.

## టెన్త్‌లో టాప్ ర్యాంక్ టార్గెట్

**ప్రజాపక్షం /జనగామ :**పదవ తరగతి ఫలితాల్లో టాప్ ర్యాంక్ సాధించడమే విజయోస్తు 2.0 లక్ష్యమని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ అన్నారు. పదవ తరగతి పరీక్షల సమర్ధవంతమైన నిర్వాహణ, ఉత్తమ ఫలితాల సాధన కోసం చేపట్టిన విజయోస్తు 2.0 కార్యక్రమం కింద ప్రత్యేక కార్యాచరణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పునాది స్థాయి అక్షరాస్యతసంఖ్యాజ్ఞానం కార్యక్రమం పురోగతి, పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణ సన్నద్ధతపై అదనపు కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి పింకేష్‌కుమార్‌తో కలిసి మండల విద్యాశాఖ అధికారులు, క్లస్టర్ హెడ్ మాస్టర్లు, ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, కెజిబివి స్పెషల్ ఆఫీసర్లతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విజయోస్తు 2.0లో భాగంగా జిల్లాలో పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే ప్రతి విద్యార్ధి ఉత్తీర్ణత సాధించేలా పాఠశాల స్థాయిలో సమగ్ర యాక్షన్ ప్లాన్ రూపొందించి తక్షణమే అమలు చేయాలని ఆదేశించారు. ప్రి ఫైనల్, మాక్ టెస్ట్‌ల ఫలితాల ఆదారంగా విద్యార్థులను స్థాయి వారిగా వర్గీకరించి బోధన నిర్వహించాలన్నారు. బలహీన, ప్రమాదంలో ఉన్న విద్యార్థులపై ప్రత్యేక రిమీడియల్ తరగతులు నిర్వయించాలని, ప్రతి ఉపాధ్యాయులు కొంత మంది విద్యార్థులను దత్తత తీసుకొని వ్యక్తిగత పర్యవేక్షణ చేయాలన్నారు. ముఖ్యప్రశ్నలు, మెడల్ పేపర్లు, బిట్ బ్యాంక్ ఆధారంగా ప్రతిరోజు సాధన కల్పించాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు రోజువారి పురోగతిని సమీక్షించి రికార్డు నిర్వయించాలన్నారు. పరీక్షల సమయంలో ఒక పరీక్షలకు మరో పరీక్షలకు మధ్య లభించే విరామ సమయాన్ని విద్యార్థుల అభ్యాసానానికి ఉపయోగించుకోవాలని సూచించారు. తదుపరి పరీక్షకు సంబంధించిన ముఖ్య అంశాల పునశ్చరణ, నిర్వహించాలని, సందేహ నివృత్తి సెషన్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రాథమిక స్థాయిలో ప్రతి విద్యార్థి చదవడం, అర్థం చేసుకోవడం, గణిత సమస్యలను పరిష్కరించే సామర్థ్యం పెంపొందించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. తల్లిదండ్రుల భాగస్వామ్యంతో ఇంటి వద్ద కూడా సాధన కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని, అధికారుల బాధ్యతలు సిహెచ్‌ఎం, ఎంఇఓలు పాఠశాలలను తరుచూ సందర్శించి అకడమిక్ మానిటరింగ్ నిర్వయించాలన్నారు. వచ్చే పదవి తరతతి పరీక్షల్లో జిల్లాను టాప్ ర్యాంక్‌లో ఉంచడమే లక్ష్యంగా పనిచేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఎఎంఓ శ్రీనివాస్, జిసిడిఓ గౌసియాబేగం తదితరులు పాల్గొన్నారు.

## బుగులు వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం /జనగామ :**శ్రీ బుగులు వెంకటేశ్వర్‌స్వామి దేవస్థానం చిల్పూరుగుట్ట బ్రహ్మోత్సవాల సందర్బంగా స్వామివారి బ్రోచర్, వాల్ పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వాహణాధికారి బి లక్ష్మి ప్రసన్న, జూనియర్ అసిస్టెంట్ కే మోహన్, అర్చకులు బి రవీందర్‌శర్మ, ఎస్ కృష్ణమాచార్యులు పాల్గొన్నారు.



**వ్యవసాయ పథకాల అమలులో పురోగతి సాధించాలి**

వ్యవసాయ పథకాల అమలులో పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ రిజ్బాన్ బాష షేక్ అన్నారు. గురువారం జిల్లాలో వ్యవసాయ రంగం అభివృద్ధి, ప్రభుత్వ పథకాల సమర్ధవంతమైన అమలు, రైతులకు సకాలంలో సేవలందింపు వంటి అంశాలపై కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులలో సమీక్ష నిర్వయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పథకాల లక్ష్య సాధనంలో మరింత వేగం పెంచాలన్నారు. గ్రామ స్థాయి నుండి కార్యాచరణ రూపొందించాలని, వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద జిల్లాకు కేటాయించిన నిధులను ఈ నెలాకరు లోపు అర్హులైన రైతులకు అందెలా తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. రైతు రిజిస్టేషన్ 60 శాతం మాత్రమే పూర్తి అయినందున మిగిలిన రైతుల నమోదు అత్యవసరంగా పూర్తి చేయాలన్నారు.

## అమ్మల చెంతనే చిన్నారులు

### కలెక్టరేట్‌లో శిశు సంరక్షణ కేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం /జనగామ :**చిన్నపిల్లలున్న తల్లులు ఆఫీస్‌లో పనిచేయాలంటే ఎంతో ఇబ్బంది పడతారు. తమ పిల్లల ఆలనా..పాలన చూసే వారు లేక, ఇంటి వద్దనే విడిచిపెట్టి రావడంతో వారు పడే ఇబ్బందులతో పనులపై దృష్టి పెట్టని వారు అనేక మంది ఉన్నారు. వారి కోసమే జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ పెద్ద కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కలెక్టరేట్‌లో చిన్న పిల్లల ఆలనా, పాలన చూడడం కోసం శిశు సంరక్షణ కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. కలెక్టరేట్‌లోని వివిధ విభాగాల్లో పనిచేసే తల్లులకు ఇప్పుడు తమ పిల్లల బాధ తీరనుంది. ఉద్యోగానికి వచ్చి విధుల్లో నిమగ్నమైనా ఇంటి వద్ద పిల్లల పరిస్థితి ఎలా ఉందో అని బెంగతో బాదపడేవారు ఎక్కువ. ఇలాంటి వారి కోసం కలెక్టర్‌లో ఏర్పాటు చేసిన శిశు సంరక్షణ కేంద్రం ఉపయోగపడనుంది. 5 సంవత్సరాల పిల్లలను మహిళా ఉద్యోగులకు ఆఫీస్‌కు తీసుకొచ్చి శిశు సంరక్షణ కేంద్రంలో వదిలిపెట్టి సంతోషంగా ఉద్యోగం చేస్తూ తమ విధులు నిర్వయించే అవకాశం దీని ద్వారా కలగనుంది. ఇందు కోసం జి4 గ్రౌండ్ ఫ్లోర్‌లో చిన్నారుల శిశు సంరక్షణ కేంద్రాన్ని కలెక్టర్ ప్రారంభించడమే కాకుండా వారు ఆడుకోవడానికి ఆట వస్తువులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్న పిల్లల మహిళా ఉద్యోగులు ఈ కేంద్రాన్ని ఉపయోగించుకోవాలన్నారు. పిల్లలు ఆడుకునే వస్తువులు ఎప్పటికి శుభ్రంగా ఉంచాలన్నారు. ఆట వస్తువులతో పాటు చిన్నారులు ఏదైనా నేర్చుకునేలా బొమ్మల పుస్తకాలు, పలకలు పెన్సల్స్, డ్రాయింగ్స్ వంటివి నేర్పించాలన్నారు. కలెక్టర్ స్వయంగా పిల్లల్ని ఆడుకునే వస్తువులపై ఎక్కించి ఆడిపించారు. ఇక నుండి పిల్లలు ఎలా ఉన్నారో అనే బెంగ లేకుండా ఉద్యోగులు తమ విధులు నిర్వయించుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జీ డిడబ్ల్యూ కోదండరాములు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పస్రా ఎస్ఐకి అభినందనలు తెలిపిన మండల యూత్ అధ్యక్షులు

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:**పస్రా పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న తాజుద్దీన్ ని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింత క్రాంతి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఎస్ ఐ తాజుద్దీన్ ను శాలువాతో సన్మానం చేసి పూల బొకే అందజేసి అభినందనలు తెలియజేశారు శాంతి భద్రతలు కాపాడడంలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు ప్రజలకు స్నేహపూర్వకంగా సేవలందిస్తూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన ఆకాంక్షించారు దీనికి స్పందించిన ఎస్ఐ తాజుద్దీన్ ప్రజల సహకారంతోనే శాంతి భద్రతలు సుస్థిరంగా ఉంటాయని ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవిస్తూ పోలీసులకు సహకరించాలని సూచించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గొంది కిరణ్ వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కు రణదీప్ గౌడ్ యూత్ నాయకులు చెరుకుల సురేష్ శ్రావన్ తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా మేముంటాం

**ప్రజాపక్షం/మంగపేట:**మండలంలో గురువారం తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ సూచనల మేరకు మండలంలోని కోమటిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వట్టం రామయ్య గత కొద్దీ రోజుల క్రితం అనారోగ్యం తో బాధపడుతూ మృతి చెందాగా వారి దశ దిన కర్మలకు గాను వారి నివాసంకు వెళ్లి అయన కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించి అన్ని వేళలా కాంగ్రెస్ పార్టీ మీ కుటుంబానికి అండగా ఉంటుంది అని దైర్యం చెప్పి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మాసిరెడ్డి వెంకట్ రెడ్డి అదే విధంగా ఇదే గ్రామానికి చెందిన మద్దిరాల సామ్రాజ్యం అనారోగ్యంతో మృతి చెందాగా వారి కుటుంబంకు ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో దామెర సారయ్య మార్పుల దయాకర్ రెడ్డి, ఎర్ర బాల నర్సయ్య, ఎస్డి పాషా, బూర్గుల సతీష్ దామెర కన్నయ్య పాల్గొన్నారు.

## మల్లిఖార్జున్‌రెడ్డిని పరామర్శించిన కవిత

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని ముత్తారం గ్రామానికి చెందిన సాక్షి తెలంగాణ స్టేట్ బ్యూరో మల్లిఖార్జున్ రెడ్డి తల్లి మధురమ్మ ఇటీవల మృతిచెందడంతో తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత గురువారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఆమె వెంట తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు మాధవి, తదితరులున్నారు.

## గ్రామ పారిశుద్ధ్య కార్మికులే నిజమైన సేవకులు



**ప్రజాపక్షం/కొడకండ్ల:** గ్రామ పంచాయితిలో పనిచేసే కార్మికులే ప్రజలకు నిజమైన సేవకులు అని కొడకండ్ల సర్పంచ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. గురువారం గ్రామ పంచాయితి కార్మికులకు పారిశుద్ధ్య పనులకు సంబంధించిన కిట్లను కార్యదర్శితో కలిసి పంపిణి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామం పరిశుభ్రంగా ఉంచేందుకు కార్మికులు నిత్యం కృషి చేస్తున్నారని వారి సేవలను కొనియాడారు. గ్రామ పంచాయితి తరుపున సిబ్బందికి అన్ని విధాల సహకారం అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్‌కు ఎంపికైన తమ్మడపల్లి జి విద్యార్థిని

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండల స్థాయిలో నిర్వహించబడిన ఫిజికల్ సైన్స్‌టాలెంట్ టెస్ట్‌లో తమ్మడపల్లి జి ఉన్నత పాఠశాల విద్యార్థిని గుండెబోయిన సాత్విక ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం సీతారామయ్య, గైడ్ టీచర్ ఆరోగ్య రెడ్డి తెలిపారు. తమ పాఠశాలకు చెందిన 9వ తరగతి చదువుతున్న సాత్విక జఫర్గడ్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి టెస్ట్‌లో పాల్గొని జిల్లా స్థాయికి ఎంపికవడంపై ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు సాత్వికను అభినందించారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



కొడిపల్లి



హనుమకొండ



తాడ్వాయి



శివ్వంపేట



రామాయంపేట



వెంకటాపూర్ (రామప్ప)



కమలాపూర్



మంగపేట



మెదక్

**ప్రజాపక్షం, కమలాపూర్:** కమలాపూర్ మండల కేంద్రంతో పాటు మర్రిపల్లిగూడెం, శంభునిపల్లి, పలు గ్రామాలలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ప్రజలు ఘనంగా నిర్వహించారు. కమలాపూర్, మర్రిపల్లి గూడెం గ్రామాలలోని ప్రధాన వీధుల గుండా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు అరటి పండ్లు పంపిణీ చేశారు. ఛత్రపతి శివాజీ భావితరాలకు స్ఫూర్తి ప్రదాత అన్నారు. హిందూ హృదయ సామ్రాట్ జయంతిని పార్టీలకు అతీతంగా గెరిల్లా యుద్ధతంత్రం, నావికా దళ ఏర్పాటుతో హిందూ సామ్రాజ్య స్థాపన కోసం పోరాడిన యోధుడి జయంతి నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ గ్రామ సర్పంచ్ సతీష్, ఆయా గ్రామాల ఛత్రపతి శివాజీ సంఘ నాయకులతో పాటు గ్రామ ప్రజలు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

**వెంకటాపూర్ (రామప్ప) :** మండల కేంద్రంలో గురువారం ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతిని పురస్కరించుకుని మెయిన్ రోడ్డు సర్కిల్ వద్ద ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పాలాభిషేకం చేసిన అనంతరం మిఠాయిలు పంచారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యుడు అజయ్ మాట్లాడుతూ శివాజీ మహారాజ్ భారత జాతి గర్వకారణమని,ఆయన చూపిన ధైర్యం,పరాక్రమం,దేశభక్తి ప్రతి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు.స్వరాజ్య స్థాపన కోసం శివాజీ మహారాజ్ చేసిన త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు.హిందూ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ఆయన చేసిన కృషి స్ఫూర్తిదాయకమని,యువత శివాజీ మహారాజ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు.అనంతరం మండల కేంద్రంలో కాషాయం జెండా పట్టుకొని బైక్ ర్యాలీ నిర్వహించారు.సర్పంచ్ మామడిశెట్టి సుగుణ,శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ సభ్యులు,ప్రజాప్రతినిధులు,యువకులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

**హనుమకొండ:** జిల్లా నడికూడ మండల కేంద్రంలో ,అలాగే నర్సక్కపల్లి గ్రామంలో చత్రపతి శివాజీకీ మండల అధ్యక్షులు లోకటి నాగేష్,గ్రామ అధ్యక్షుడు హెండిగా నగేష్, నాగూర్ల సంతోష్ కుల బంధువుల ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధీరత్వ ప్రతీక శివాజీ మహారాజ్ అని,రాజమార్గంలో మార్గదర్శకుడు శివాజీ మహారాజ్ అని భారతీయ పౌరుషానికి రూపం,సమతా స్ఫూర్తిదాయకుడు వీరి స్ఫూర్తిని కొనియాడారు.శివాజీ మహారాజ్ కు కులం,మతం అనే పట్టింపులు లేవని తెలిపారు.ఆరె సంఘం కుల బంధువులు పాల్గొన్నారు.

**వేలేరు :** వేలేరు మండలంలోని పీచర,మల్లికుదుర్ల,వేలేరు గ్రామాలలో గురువారం చత్రపతి శివాజీ జయంతీ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅథిథిగా రాష్ట్రనాయకుడు మారుజోడు నర్సింగారావు,హాజరై మాట్లాడుతూ చత్రపతి శివాజీ బ్రిటిష్ వారితో గెరిల్లా పోరాటం చేసిన మహాయోధుడు ఆయన బ్రిటిష్ సామ్రాజ్యవాదులను గడగడలాడించిన ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు గ్రామసర్పంచ్ మరిజె అనిత నర్సింగారావు,ఉత్సవకమిటీ అధ్యక్షుడు గద్దె నవీన్,జిల్లా నాయకుడు లోనె రాజేందర్,గ్యారంపెల్లి అశోక్,మండలప్రశాంత్,రామస్వామి,కోటి,వరికోలు రాజేష్, ఇట్టబోయిన రమేష్,పాల్గొన్నారు.

**నర్సంపేట :** చత్రపతి శివాజి గొప్ప పోరాట యోధుడేకాకుండా ఆయన భారతీయ సామాజిక ముఖ చిత్రాన్ని మార్చిన గొప్ప విప్లవకారుడిగా కూడా చరిత్రలో నిలిచిపోయారని బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ. రాజేంద్ర ప్రసాద్‌రెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణంలోని బాలాజీ మహిళా డిగ్రీ కళాశాలలోచత్రపతి శివాజీ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.నర్సంపేట మున్సిపాలిటి నూతన చైర్ పర్సన్‌గా ఎంపికైన పెండెం శ్రీలక్ష్మి రామానంద్‌ను శాలువా, పూలమాల, మెమోంటోతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ వనజ, డాక్టర్ రాజేశ్వర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ మోర్తాల రామ్ రాజ్, కౌన్సిలర్లు మాదాసి రవి, బాణాల లక్ష్మి ప్రసన్న శ్రీనివాస్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



తొర్రూరు

**నెక్కొండ:** భారతదేశ గర్వకారణం, హైందవ సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ర్యాలీ ప్రారంభానికి ముందు శివాజీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, పిఏసిఎస్ మాజీ చైర్మన్ మారం, ప్రముఖ న్యాయవాది కొమ్ము రమేష్ యాదవ్, ఎంఆర్‌పిఎస్ టిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఈదునూరి యాకయ్య, ఏఐటియూసి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందిక చెన్నకేశవులు, ఎంగిలి రామ్మోహన్ రెడ్డి, సహజ కవి రాపాక శ్రీనివాస్, కార్యక్రమ నిర్వాహకుడు శ్రీరంగం సంపత్, శ్రీరంగం సాగర్, సొంటిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు నాయిని అశోక్, రావుల భాస్కర్‌రెడ్డి, బత్తుల శ్రీనివాస్, కనుకుర్తి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ స్వాభిమానం, ధైర్యం దేశభక్తికి ప్రతీకగా నిలిచిన శివాజీ మహారాజ్ జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అనంతరం నెక్కొండ పట్టణ ప్రధాన వీధుల గుండా జయంతి ర్యాలీ ఉత్సాహంగా నిర్వహించారు.

**మంగపేట:** మండల కేంద్రంలో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి అనంతరం జ్వాల చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు కోడెల నరేష్ మాట్లాడుతూ, ఛత్రపతి శివాజీ మహారాజ్ దేశభక్తి, ధైర్యసాహసాలు పరిపాలనా నైపుణ్యం గురించి వివరించారు. 1630లో మహారాష్ట్రలోని శివనేరి కోటలో జన్మించిన శివాజీ, చిన్ననాటి నుంచే స్వరాజ్య స్థాపన లక్ష్యంగా కృషి చేశారని తెలిపారు. మొఘల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడుతూ మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించి, ప్రజల రక్షణ కోసం కట్టుదిట్టమైన పరిపాలన అమలు చేశారని పేర్కొన్నారు. మహిళల గౌరవం, రైతుల సంక్షేమం ధార్మిక సహనానికి ప్రాధాన్యత ఇచ్చిన మహానేతగా ఆయన చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జ్వాల చారిటబుల్ ట్రస్ట్ గౌరవ సలహాదారులు ఇప్పాల నరేష్, కోశాధికారి గగ్గురి మహేష్, రాఘవచారి ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

**తాడ్వాయి:** మండల కేంద్రంలని బీరెల్లి గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలు యువత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా సర్పంచ్ జాజ విజయ చంద్రం హాజరై శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివాజీ మహారాజ్ భారతదేశ చరిత్రలో ధైర్యవంతుడైన రాజు సమర్థవంతమైన పాలకుడు అని పేర్కొన్నారు. స్వరాజ్య స్థాపనే లక్ష్యంగా చేసుకొని మొగల్ సామ్రాజ్యానికి ఎదురుగా నిలిచి మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించిన వీరుడని పేర్కొన్నారు. శివాజీ మహారాజ్ కోట్లాది మంది భారతీయులకు ఆదర్శప్రాయుడని ఆయన అనుసరించిన పరిపాలన విధానాలు వ్యక్తిత్వం నేటి తరానికి ఆదర్శ ప్రాయమన్నారు. ప్రజల సంక్షేమం న్యాయం, ధర్మం ఇవి ఆయన పాలనకు మూల సూత్రాలని తెలిపారు. రైతులు సామాన్య ప్రజల హక్కులను కాపాడిన రాజుగా ఆయనకు గొప్ప గౌరవం ఉందని అన్నారు. శత్రువుల పట్ల కూడా మానవత్వం చూపిన ఉదాత్తమైన నాయకుడిగా శివాజీ మహారాజ్‌ను కొనియాడారు. హిందూ ధర్మ పరిరక్షణకు శివాజీ మహారాజ్ చేసిన సేవలు ఎనలేనివని తన రాజ్యంలోని స్త్రీలను తన శత్రురాజ్యంలో స్త్రీలను తోబుట్టువులుగా భావించి పసుపు కుంకుమ చీరలు ఇచ్చేవారని అలాంటి ధీరుడు మన భరత ఖండంలో జన్మించడం మన అదృష్టంగా భావించాలని అన్నారు. ఉప సర్పంచ్ బాసారి అశోక్, గ్రామస్తులు బెజ్జూరి శ్రీకాంత్, అన్నల కిషోర్, కోడం సత్యం, నూశెట్టి రాము, జాబ వెంకన్న, మోరె నర్సింగరావు, పోగు నగేష్, అన్నాల శ్రీను, పాల్గొన్నారు.

**గూడూరు;** గూడూరు మండలం కేంద్రంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా గురువారం ఘనంగా వేడుకలు నిర్వఃధంచారు.చత్రపతి శివాజీ యువసేన ఆద్వర్యంలో హిందువులంతా కలిసి శివాజీ మహారాజ్ విగ్రహంతో భారీ ర్యాలిగా శివాజీ జమంతి యాత్రపను చేపట్టారు. ఈయాత్రను గూడూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కోమ్మాలునాయక్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ చంటి స్వామి పింగిలి శ్రీనువాస్ వెంకటేశ్వర్లు బీరం శ్రీపాల్‌రెడ్డి హిందూ మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**రామాయంపేట:** రామాయంపేట పట్టణంలో శివాజి మహారాజ్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. మున్సిపల్ చైర్మెన్ గజవాడ లావణ్య నాగరాజు శివాజి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శివాజి మహరాజ్ మరాఠా ప్రజల్లో పోరాట స్ఫూర్తిని రగిలించిన వీరుడని కొనియాడారు. ఆయన త్యాగాలను స్ఫరిస్తూ ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం బిజేపి, బిఆర్ఎస్ నాయకులు సైతం శివాజి జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజేపి నాయకులు కార్యకర్తలు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**శివ్వంపేట :** మండలంలోని పిల్లుట్ల గ్రామంలో బీజీఆర్ యువసేన ఆధ్వర్యంలో బండారి సంతోషగంగాధర్ సారథ్యంలో గురువారం ఛత్రపతి శివాజి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయ ఛైర్‌పర్సన్ సుహాసినిరెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షులు సుదర్శన్‌గౌడ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువతకు స్ఫూర్తిదాయకమని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ శివాజి అడుగుజాడల్లో నడవాలని అన్నారు. సీనియర్ నాయకులు లక్ష్మి కాంతరావు, సర్పంచ్ కిషన్‌నాయక్, రాధాకృష్ణ, శ్రీశైలంయాదవ్, డాక్టర్ సంద్ర సుదర్శన్, ఆలయ కమిటీ ఛైర్మన్ పిల్లి శివకుమార్, కుమ్మరి నాగరాజు, బండారి నాగేందర్, సాయికిరణ్, రాజు పాల్గొన్నారు.

**కౌడిపల్లి :** మండల పరిధిలోని సలాబత్పూర్ గ్రామంలో గురువారం రోజున చత్రపతి శివాజీ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు జయంతి వేడుకలలో భాగంగా శివాజీ చిత్రపటంతో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామంలోని గ్రామపంచాయతీ ప్రాంగణంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో మరియు దాతల సహకారంతో శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. సర్పంచ్ ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ, యువకులు గత మూడు సంవత్సరాల నుంచి విగ్రహం గ్రామంలో ఏర్పాటు చేద్దామని అనుకోవడం జరిగిందని దాతల సహకారంతో విగ్రహం ఏర్పాటు చేయడం జరిగిందని దాతలకు అందరికీ గ్రామస్తులు యువకులు ధన్యవాదాలు తెలియజేశారు. ఇలాంటి మరిన్ని కార్యక్రమాలకు ప్రతి ఒక్క యువకులు గ్రామస్తులు ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమని తెలియజేశారు అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. సర్పంచ్ ప్రవీణ్ రెడ్డి, ఉప సర్పంచ్ లింగం గౌడ్, దాత మల్లంపేట వాస్తవ్యులు పద్మారావు వీరారెడ్డి, శివాజీ యూత్ సభ్యులు దాతలు గ్రామ పెద్దలు ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**మెదక్ :** హిందూ సామ్రాజ్య స్థాపకులు ఛత్రపతి శివాజీ మహారాజ్ ను యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆర్ఎస్ఎస్ నగర సంగచాలక్ డాక్టర్ ఇప్ప భానుచందర్ తెలిపారు. గురువారం ఛత్రపతి శివాజీ జన్మదినాన్ని పురస్కరించుకొని ముఖ్యఅతిథిగా ఆర్ఎస్ఎస్ నగర సంగచాలక్ డాక్టర్ ఇప్ప భానుచందర్ హాజరై మెదక్ జిల్లా కేంద్రంలోని రాందాస్ చౌరస్తాలో స్థానిక శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జెండా ఆవిష్కరణ చేసి ఉపన్యసించారు. శివాజీ మహారాజ్ దేశంలో ఉన్న ప్రతి ఒక్కరికి ఆదర్శ పురుషుడిని ఆన్నారు. శివాజీ కమిటీ అధ్యక్షులు మాయ శంకర్, ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు నాయిని ప్రసాద్, కార్యదర్శి సునీల్, పరశురాం, పృధ్వి, చెన్న రామచందర్, జగదీష్, చింతల శ్రీను, వంశీ, చిన్నా తో పాటు పాల్గొన్నారు.

**తొర్రూరు :** పట్టణ కేంద్రంలోని శివాజీ యూత్ బీరప్ప నగర్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షుడు పడాల ప్రవీణ్‌తో పాటు పలువురు ప్రతినిధులు చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. చత్రపతి శివాజీ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకొని కొనసాగించాలన్నారు. ధరావత్ పద్మ, కర్నె నాగరాజు, భూసాని జయమ్మ, తూర్పాటి రవి, పేర్ల జంపన్న, మాడ్గుల భవాని, అల్లం శ్యామల, కిన్నెర కవిత, చకిలేల మణిరాజ్‌లను ఘనంగా సన్మానించారు.